క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భానుపురి : సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని పట్టణంలోని విజయ కాలనీలో గల సిలోయం వర్షిప్ సెంటర్‌లో గురువారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మీసాల గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డం డేవిడ్ రాజు, వైస్ ప్రెసిడెంట్‌గా రెమడాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సైమన్, ట్రెజరర్‌గా సామెల్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా సైమన్, చీఫ్ కోఆర్డినేటర్ గా చంద్రశేఖర్, మీడియా కన్వీనర్‌గా సామెల్సన్, సభల కన్వీనర్‌గా మిర్యాల పాకిరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా రాంబాబు, పీటర్‌లను ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా శ్రవణ్ కుమార్, చీఫ్ అడ్వైజర్లుగా డాక్టర్ సెల్వి కొత్తపల్లి, సామిల్ గుండు, సలహాదారులుగా లాజర్ నాయక్, ప్రభుదాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సామిల్, సుదర్శనం, సుధాకర్, సామ్సంగ్, డేవిడ్‌రాజు, కరుణాకర్, లింగా నాయక్, పీటర్ బాబు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కళాకారులు

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 583 మంది కళాకారులకు గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం పీఆర్సీ పెంచి తమ జీవితాల్లో వెలుగులు నింపిందని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ పాక ఉపేందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక కళాకారులకు గౌరవ వేతనం పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం దండు మైసమ్మ దేవాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి క్రిష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు మాగి శంకర్, వెన్నెల నాగరాజు, ఈర్ల సాయి, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, మేడిపల్లి వేణు, గజ్జి మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శికి సన్మానం



సన్మానిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి మంగమ్మ చివ్వెంల మండలానికి బదిలీ కావడంతో గ్రామపంచాయతీ సిబ్బంది ఆమెను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ తొన్కునూరి వెంకన్న, సమ్మయ్య, సోమయ్య, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

బెదిరించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని ఆందోళన

చివ్వెంల : ప్లాట్లు ఏర్పాటు చేయాలన్నా, వ్యాపారం చేయాలన్నా అనుమతి తీసుకోవాలని బెదిరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన కొండ్ర సతీష్ గురువారం కుడకుడలో ఆందోళన చేశాడు. అనంతరం అతడు మాట్లాడారు. తాను చివ్వెంల మండలం కుడకుడ గ్రామ శివారులో 2011లో 533 గజాల స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపాడు. అయితే ఇటీవల ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేయించి, షెడ్ ఏర్పాటు చేయగా.. కుడకుడకు చెందిన మాజీ సర్పంచ్ గొట్టెటి సైదులు ఆ ప్లాట్ వద్దకు వచ్చి బెదిరించాడని అన్నారు. గ్రామంలో ఎవరు ప్లాట్లు చేయాలన్నా, వ్యాపారం చేయాలన్నా తన అనుమతి ఉండాలని ఫెన్సింగ్ రాళ్లు, షెడ్‌ను డోజర్‌తో ధ్వంసం చేయించాడని తెలిపాడు. దీంతో సైదులుపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు. ఈ విషయమై ఎస్‌ఐ వెంకట్ రెడ్డిని వివరణ కోరగా దాడికి పాల్పడిన గొట్టెటి సైదులుతోపాటు, పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపాడు.

అభ్యసన సామర్థ్యం పెంచాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బాలునాయక్ కోరారు. మండలంలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం ఆ కాంప్లెక్స్ పరిధిలోని హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు జాతీయ సాధన సర్వే కార్యక్రమంపై శిక్షణ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎన్‌ఓ కుంభం ప్రభాకర్, హెచ్‌ఎంలు వి.రవీందర్‌రెడ్డి, సీహెచ్.ధర్మయ్య, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- కంచె లేకుండా ఇళ్ల మధ్య, రోడ్ల వెంబడి ఏర్పాటు
- భయాందోళనకు గురవుతున్న సమీప ప్రాంతాల ప్రజలు



రాజుతండాలో ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



మున్యానాయక్ తండాలో..

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె లేకుండా రోడ్ల పక్కన, ఇళ్ల మధ్య ఏర్పాటు చేయడంతో ప్రమాదం పొంచి ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

జనావాసాల్లో అధికం..

పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పాఠశాలలు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఇష్టారీతిగా ఏర్పాటు చేశారు. వీటి సమీపం గుండా రాకపోకలు చేయాలంటే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో వాల్య తండాలోని ప్రభుత్వ పాఠశాల వద్ద పిల్లలకు అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. మున్యానాయక్ తండాలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీతోపాటు, పశువులు తిరిగే ప్రాంతంలోనే ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నది. వాటి చుట్టూ ఎలాంటి కంచె లేకపోవడంతో చిన్న పిల్లలతోపాటు, పశువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

అంతులేని నిర్లక్ష్యం..

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె నిర్మాణంపై సంబంధిత శాఖల అధికారులు అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. సమస్యను విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కంచె ఏర్పాటు చేయాలి

చాలా గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేకుండా ఉన్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగకుండా కంచెలు ఏర్పాటు చేయాలి.

– ధరావత్ శ్రీనివాస్ నాయక్, రాజుతండా

సమస్య పరిష్కరించాలి

అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎలాంటి ప్రమాదం జరుగకుండా చూడాలి. ఇళ్ల మధ్య ఉండటంతో వర్షాలు పడినప్పుడు ఇబ్బందులు పడుతున్నాం. ప్రజలు భయపడుతున్నారు. కంచెలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలి.

– బానోతు మంగులాల్, మున్యానాయక్‌తండా

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, వైద్యసిబ్బంది

సూర్యాపేటటౌన్ : తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా.శ్రీకాంత్ బట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.జయలత అన్నారు. గురువారం జనరల్ ఆస్పత్రి, మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో వైద్య కళాశాల విద్యార్థులు, నర్సింగ్ స్టాఫ్, నర్సింగ్ విద్యార్థులతో కలిసి తల్లి పాల ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముర్రుపాలలో ఎన్నో రకాల ఔషధ గుణాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్లు డా.సునీత, డా.హిమబిందు, డా.పద్మని, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుడు కృష్ణమూర్తికి నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకు పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. కాచం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, ఆరే రామకృష్ణారెడ్డి, వనం సోమయ్య, గుండు సైదయ్య, నరసింహారావు, శీలం శ్రీను, చిన్నపంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు

భానుపురి : మోతె మండలం రాఘవపురం ఎక్స్ రోడ్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 21, 22వ తేదీలలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచేందుకు ప్రభుత్వం వెంటనే కొత్త జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జానయ్య, హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, ఆరే రామకృష్ణారెడ్డి, వనం సోమయ్య, సైదయ్య, చిన్నపంగా నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు



సూర్యాపేట రూరల్ : మాట్లాడుతున్న తహసీల్దార్



తిరుమలగిరి : మాట్లాడుతున్న డీజీఎం

సూర్యాపేట రూరల్ : తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, రైతులకు అధికారులు ఇబ్బందులు కలిగించొద్దని తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూముల రిజిస్ట్రేషన్ సక్రమంగా జరిగేలా అధికారులు పని చేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రుక్మొద్దిన్, ఆర్ఐలు శ్రీధర్, రవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : రుణమాఫీ విషయంలో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని డీసీసీబీ డీజీఎం కురువానాయక్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం తిరుమలగిరి డీసీసీ బ్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో రైతుల రుణమాఫీ కోసం రెన్యువల్ చేయడానికి 1బీ చాలని, ఈసీ అవసరం లేదని తెలిపారు. రైతుల నుంచి ముందుగానే వడ్డీ చెల్లింపులు అవసరం లేదని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులు బ్యాంకుల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. వ్యవసాయ సహకార సంఘంలో గతంలో రూ.1 లక్ష వరకే రుణాలు ఇవ్వగా, ఈసారి మాత్రం రూ.1.50 లక్షల వరకు పెంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎస్‌కే.అలీమొద్దిన్, సూపర్‌వైజర్ సృజన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

సూర్యాపేట రూరల్ : సీజనల్ వ్యాధులు, వీధి కుక్కల పట్ల గ్రామంలో జాగ్రత్తగా ఉండాలని పురపాలక శాఖ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సీహెచ్ శివప్రసాద్ అన్నారు. గురువారం పిల్లలమర్రి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వి.వై సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వీధి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వంగాల రవీందర్, వీరబాబు, కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పుపై సంబరాలు



చివ్వెంల : మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న న్యాయవాదులు



తుంగతుర్తి : మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చివ్వెంల : ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ గురువారం సూర్యాపేట జిల్లా కోర్టు ఎదుట పలువురు న్యాయవాదులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణ సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దపుకు మల్లయ్య, జీలరక చంద్రమౌళి, కోక రంజిత్ కుమార్, మొల్గూరి సోమశేఖర్, మీసాల శ్రీనివాస్, చిత్రం విశ్వనాథ్, పాముల సీతారాములు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

తుంగతుర్తి : ఎస్సీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు మిట్టగనపుల పురుషోత్తం, భిక్షం, రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు సాయిబాబా, ముత్తిలింగం, సోమయ్య, వెంకన్న, శ్రీనివాస్, అంజయ్య, గంగరాజు, రవికుమార్, నరేష్, నవీన్, ప్రవీణ్, గిరి, సుధాకర్, కిరణ్, నాగయ్య, వెంకన్న, సైదులు, పరశురాములు, వెంకటనర్సు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెల్పడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ తిమ్మాపురంలో గురువారం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్ర మల్లేషం, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు వెంకన్న, బొడ్డు వెంకటనర్సు, చెరుకుపల్లి లక్ష్మణ్, రమేష్, భాస్కర్, కిష్టయ్య, వెంకన్న, భిక్షం, ప్రవీణ్, జీడి రాధ, బొడ్డు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రకటన పట్ల హర్షం

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని హర్షిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి తిమ్మాపురంలో స్వీట్లు పంచారు. ఏబీసీడీ వర్గీకరణను అన్ని రాష్ట్రాల కన్న ముందుగా తెలంగాణలో అమలుచేస్తామని సీఎం చెప్పడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి జీడి సుందర్, జీడి లక్ష్మణ్, మహేష్, నర్సయ్య, రాంబాబు, వెంకన్న, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : తిమ్మాపురంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నూతనకల్ : చిల్పకుంట్లలో..

వీరన్న ఆశయం నెరవేరింది

తుంగతుర్తి : మారోజు వీరన్న ఆశయం నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూసపల్లి భిక్షం అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారోజు వీరన్న నాడే కుల వర్గ పోరాటాలను తీసుక వచ్చాడని గుర్తుచేశారు. నేడు సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై తీర్పు ఇవ్వడం హర్షణీయమని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాహనాల రద్దు తగదు

తుంగతుర్తి : రాజకీయ కక్ష సాధింపుతో ప్రభుత్వ ఆస్పత్రుల్లోని ఆర్‌బీఎస్‌కే అద్దె వాహనాలను రద్దు చేయడం తగదని ఆర్‌బీఎస్‌కే డ్రైవర్ కమ్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకుడు రాములు గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 300 ఆర్‌బీఎస్‌కే వాహనాలు నడుస్తున్నాయని తెలిపారు. అయితే తుంగతుర్తి నియోజకవర్గంలోని 2 వాహనాలను, సూర్యాపేటలోని ఒక వాహనాన్ని మాత్రమే ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఒత్తిడితోనే వాహనాల తొలగింపు జరిగిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలు చూడాలి తప్ప.. గెలిచిన తరువాత ప్రజలందరిని సమానంగా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదేనని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కక్ష సాధింపు ధోరణికి వెళ్తున్నారని ఆరోపించారు. ఆయనతో పాటు కురుసు వెంకట్‌నారాయణ, తదితరులు ఉన్నారు.

సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుల నిరసన



సూర్యాపేట టౌన్ : ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు



తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తిలో నిరసన తెలుపుతున్న నాయకులు



అర్వపల్లి : కొమ్మాలలో..

సూర్యాపేటటౌన్ : అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు బేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మహిళా కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మహిళా శాసన సభ్యుల పట్ల అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సీహెచ్.చంద్రమౌళి, కందుకూరి బాబు, నాని, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : శాసన సభలో మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, దుర్గయ్య, వెంకట్, సోమయ్య, శ్రీనివాస్, వెంకన్న, రవి, నాగమల్లు, రాములు, మనోజ్, పరశురామ్, నాగు, మల్లేష్ పాల్గొన్నారు.

నూతనకల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు విడ్డూరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమై పోతామంటూ అసెంబ్లీ సాక్షిగా మాట్లాడటం రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను అగౌరవపర్చినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్‌కుమార్, మహేశ్వరం మల్లికార్జున్, మొగుళ్ల వెంకన్న, రేసు వెంకటేశ్వర్లు, మూరగుండ్ల సైదులు, తాండు మల్లయ్య, సురేందర్, రాంరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని నిరసిస్తూ గురువారం కొమ్మాల గ్రామంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు గంగదెరి వెంకట్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాచకొండ యాదగిరి, బయ్య కృష్ణ, సూరారపు అంజి, వల్లెపు రమేష్, డి.సంపత్, బి.నాగులు, ఎస్.వంశీ, ఎస్.వెంకటయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ధర్నాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి, పాతూరి లింగారెడ్డి, గంగవెల్లి రాజేంద్రప్రసాద్, రాజు, వడ్డాణం మధుసూదన్, శిరంశెట్టి వెంకన్న, ఉమామహేశ్వర్, అవిలయ్య, రేసు వెంకన్న, సంజీవరెడ్డి, అమృతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్ : ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండా రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ దుకాణాలను తెరిచి లబ్ధిదారులకు సరుకులు అందించాలని ఆయన ఆదేశించారు. ప్రతి రేషన్ దుకాణం ముందు స్టాక్ బోర్డులను ప్రదర్శించాలని అన్నారు. సమయపాలన పాటించని డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వంశీరాజ్, ఆర్ఐ ప్రసాద్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాసోజు శంకర్, ఎండీ.జహంగీర్, మరికంటి సంజీవ, మారగాని మారయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురు అధికారుల బాధ్యతలు స్వీకరణ



సురేష్, ఎస్‌ఐ, తిరుమలగిరి



పాండయ్య, ప్రిన్సిపల్, జూ.కళాశాల, నెమ్మికల్

తిరుమలగిరి : తిరుమలగిరి ఎస్‌ఐగా వూకుర్తి సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన సత్యనారాయణ గౌడ్ సూర్యాపేట (వీఆర్)కు బదిలీ అయ్యారు. సురేష్ నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి టూ టౌన్ ఎస్‌ఐగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా వంశీరాజ్

నూతనకల్ : మండల డిప్యూటీ తహసీల్దార్‌గా వంశీరాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీటీగా పనిచేసిన శ్రీధర్‌నాయక్ మేళ్లచెర్వుకు బదిలీపై వెళ్లారు. సూర్యాపేట డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన వంశీరాజ్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పాండయ్య

ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా దార పాండయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ పాండయ్య నాగార్జునసాగర్ (విజయపురి నార్త్)జూనియర్ కళాశాల నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రాకేంద్ కుమార్ బదిలీపై నల్లగొండ కేపీఎం కళాశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాండయ్యకు కళాశాల అధ్యాపకులు గునగంటి వెంకటేశ్వర్లు, వి.దశరథ, బల్లెం లక్ష్మయ్య, పొన్నోజు అశోక్, ఎల్.నాగార్జున, ప్రసాద్ కుమార్, పవన్ కుమార్, మమత, సరిత, మరియమ్మ, వెంకటయ్య, ఉపేంద్రాచారి, విద్యార్థులు స్వాగతం పలికారు. రికార్డు అసిస్టెంట్‌గా చంద్రకాంత్, సబార్డినేట్‌గా రాములు కళాశాలలో బాధ్యతలు చేపట్టారు.

పెన్‌పహాడ్ ఎంపీఓగా సంజీవయ్య

పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ సంజీవయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌లు గురువారం బాధ్యతలు చేపట్టారు. సంజీవయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌లు ఆత్మకూర్(ఎస్) మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

నాగారం ఎంపీఓగా మారయ్య

నాగారం : నాగారం మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ)గా కె.మారయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం నాగారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ఎంపీఓగా పనిచేస్తున్న ధార శ్రీనివాస్ బదిలీపై మునగాలకు వెళ్లగా ఆయన స్థానంలో తిరుమలగిరి మండల ఎంపీఓగా పనిచేస్తున్న కె.మారయ్య నాగారం మండలానికి వచ్చారు.